## విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్ మంగళవారం 22 అక్టోబర్ 2024 పేజీలు : 4 వెల : 2.00


## ముత్యాలమ్మ గుడి నిందితుడికి కఠిన శిక్ష పడేలా చేస్తం: మంత్రి పొన్నం ప్రభాకర్




**మన వార్త** సికింద్రాబాద్ ముత్యాలమ్మ గుడిలో అమ్మవారి విగ్రహాన్ని ధ్వంసం చేసిన నిందితుడిని కఠిన శిక్ష పడేలా చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేశ్‌తో కలిసి ముత్యాలమ్మ ఆలయ కమిటీ సభ్యులు ఆయనను ఆదివారం కలిశారు. ముత్యాలమ్మ గుడి ఘటనను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుందని మంత్రి తెలిపారు. ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తామన్నారు. కంటోన్మెంట్‌ఎమ్మెల్యే శ్రీగణేశ్ మాట్లాడుతూ.. గుడి పునర్నిర్మాణానికి తన సొంత నిధుల నుంచి రూ. 10 లక్షలు అందజేస్తానని చెప్పారు. అలాగే మంత్రి తన నిధుల నుంచి మరో రూ. 10 లక్షలు దేవాలయ పునర్నిర్మాణానికి అందజేస్తామని హామీ ఇచ్చారన్నారు. కమిటీ సభ్యులు సంతోష్, కిరణ్, సాయి ప్రకాశ్, కిషన్, ఎల్లిస్, వైష్ణవి, సోను ఉన్నారు.

## ష్యూరిటీ పెట్టినందుకు ప్రాణం పోయింది




**– పరిచయస్తుడు తీసుకున్న అప్పుకు జమానత్ సంతకం పెట్టిన వ్యక్తి...**

**మన వార్త** వ్యక్తి తీసుకున్న అప్పుకు పెట్టిన ష్యూరిటీ ప్రాణాల మీదకు తెచ్చింది. అప్పు తీసుకున్న వ్యక్తి ఐపీ పెట్టి వెళ్లిపోవడంతో అప్పు ఇచ్చిన సర్కార్ టీచర్ మధ్యవర్తిని వేధించడం మొదలుపెట్టాడు. రూ. 3 లక్షల అసలుకు వడ్డీతో కలిసి రూ. 5 లక్షలు కట్టినప్పటికీ ఇంకా రూ. 5 లక్షలు కట్టాలని వేధిస్తుండడంతో మధ్యవర్తి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన వరంగల్ నగరంలో ఆదివారం జరిగింది. మృతుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... హనుమకొండ బస్ డిపో సమీపంలోని గోకుల్‌నగర్‌లో మాశెట్టి రాంబాబు (50) కిరాణ షాపు నడుపుతూ జీవిస్తున్నాడు. ఇతడికి కొన్ని రోజుల కింద ప్రైవేట్ ఫైనాన్స్ నడిపే, గవర్నమెంట్ టీచర్ రమేశ్ పరిచయం అయ్యాడు. వీరిద్దరికీ తెలిసిన విష్ణు అనే వ్యక్తికి రమేశ్ ఐదేండ్ల కింద రూ. 3 లక్షలు అప్పు ఇచ్చాడు. ఈ టైంలో రాంబాబుతో ష్యూరిటీ సంతకం పెట్టించుకున్నాడు. విష్ణు ఐపీ పెట్టి వెళ్లిపోవడంతో రమేశ్ డబ్బుల కోసం మధ్యవర్తిగా సంతకం పెట్టిన రాంబాబును వేధించడం మొదలు పెట్టాడు. దీంతో రాంబాబు రూ. 5 లక్షలు చెల్లించాడు. అయితే అసలు, వడ్డీ కలిపి రూ. 20 లక్షలు అయిందని, మిగతా డబ్బులు కూడా కట్టాలంటూ రమేశ్ ఓ లీడర్ ఎస్కార్ట్ డ్రైవర్‌గా పనిచేసే తన బావ ఉపేందర్‌తో కలిసి రాంబాబుపై ఒత్తిడి పెంచాడు. వేధింపులు తట్టుకోలేక రాంబాబు ఈ నెల 16న ఎలుకల మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే నగరంలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో చేర్పించారు. 17న సుబేదారి పోలీసులకు ఫిర్యాదు చేశారు. రాంబాబు ట్రీట్‌మెంట్ తీసుకుంటూ శనివారం రాత్రి చనిపోయాడు. దీంతో మృతుడి కుటుంబ సభ్యులు బంధువులు ఆదివారం మధ్యాహ్నం రాంబాబు డెడ్‌బాడీతో టీచర్ రమేశ్‌ఇంటి ఎదుట ఆందోళనకు దిగారు. తమకు న్యాయం జరిగే వరకు ఇక్కడి నుంచే కదిలే ప్రసక్తే లేదని పట్టుపట్టారు.

## క్రెడిట్ కార్డుల బిల్లులు చెల్లించలేకనే ఆత్మహత్య




**మన వార్త** క్రెడిట్ కార్డులపై తీసుకు న్న రుణం చెల్లించాలని బ్యాంకర్లు వేధించడంతో ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన వరంగ ల్ జిల్లా నాచినపల్లిలో ఆదివారం జరిగింది. వివరాలిలా ఉన్నాయి. నాచినపల్లికి చెందిన దార ప్రసాద్ (35) కాకతీయ వర్సిటీలో డిగ్రీ పూ ర్తి చేసిన అనంతరం హైదరాబాద్‌లోని ఓ షాపింగ్‌మాల్‌లో పనిచేశాడు. ఈ క్రమంలోనే వివిధ బ్యాంకులకు చెందిన 10 క్రెడిట్ కార్డులు తీసుకున్నాడు. వాటి ద్వారా రుణం తీసుకొని హైదరాబాద్‌లోనే చిట్టీ వేశాడు. చిట్‌ఫండ్ కంపెనీ దివాలా తీయడంతో ఆ డబ్బులు రాలేదు. దీంతో క్రెడిట్ కార్డుల కిస్తీ లు చెల్లించలేక ఆరు నెలల క్రితం ఉద్యోగం మానేసి ఇంటికి వచ్చాడు. అప్పటి నుంచి ఆయా బ్యాంకుల రికవరీ బృందా లు నాచినపల్లికి వచ్చి ప్రసాద్‌ను నిలదీయగా, ఈ నెల 19న చెల్లిస్తానని చెప్పాడు. వాయిదా సమయం రావడం.. డబ్బు చేతిలో లేక భయపడి ఇంట్లో ఉ రివేసుకున్నాడు. ప్రసాద్ తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

## తెలంగాణ పోలీసులకు సీఎం భారీ గుడ్ న్యూస్



**మన వార్త** తెలంగాణ పోలీసులకు సీఎం రేవంత్ రెడ్డి భారీ గుడ్ న్యూస్ చెప్పారు. వీరమరణం పొందిన పోలీసుల కుటుంబాలకు కోటి రూపాయలు నష్టపరిహారంగా అందిస్తామని ప్రకటించారు. గోషామహల్ అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించిన అనంతరం మాట్లాడిన సీఎం.. ఈ కీలక ప్రకటన చేశారు. కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్ కు కోటి రూపాయలు, ఎస్సై, సీఐలు వీరమరణం పొందితే రూ. 1.25 కోట్లు, డీఎస్పీ, అడిషనల్ ఎస్పీ, ఎస్పీలు వీరమరణం పొందితే రూ. 1.50 కోట్లు, ఐపీఎస్ లు మరణిస్తే.. పరిహారంగా వారి కుటుంబాలకు రూ. 2 కోట్లు ప్రభుత్వం ఇస్తుందని సీఎం తెలిపారు. అలాగే వారి కుటుంబంలో ఒకరికి అర్హతను బట్టి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని చెప్పారు. శాశ్వతంగా అంగవైకల్యం పొందిన అధికారుల ర్యాంకును బట్టి రూ. 50 లక్షల నష్టపరిహారం చెల్లిస్తామని సీఎం స్పష్టం చేశారు.

## చిన్ననాటి స్నేహితురాలి కుటుంబానికి ఆర్థికసాయం

## అందించిన మంత్రి సీతక్క



**మన వార్త** తాడ్వాయి ఇటీవల అనారోగ్యంతో బయ్యక్కపేట గ్రామానికి చెందిన మంత్రి సీతక్క చిన్ననాటి స్నేహితురాలు ఏఎన్ఎం మహిపతి గౌరీ, వారి సోదరుడు చందా శేషగిరి ఇద్దరు వారం రోజుల తేడాతో మృతి చెందడంతో వారి కుటుంబాలను ఆదివారం రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ సీతక్క సందర్శించి వారి కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సహాయం అందించారు. సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ చిన్న నాటి స్నేహితురాలు మైపతి గౌరి మరణం నన్ను ఎంతగానో భాదించింది అని వారు ఎక్కడ ఉ న్నా వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆశిస్తూ వారి కుటుంబానికి అండగా ఉంటామని మంత్రి వర్యులు సీతక్క తెలిపారు. వారు మన మధ్య లేకపోవడం బాధాకరం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బాణోత్ రవి చందర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బొల్లు దేవేందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న, మాజీ సర్పంచ్ ముజాఫర్ హుస్సేన్, రాష్ట్ర, జిల్లా బ్లాక్ మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాయిన్ పెట్టుబడి కోసం ఆస్తులు తాకట్టు

## అత్యాశకు పోయి అవస్థలు




**మన వార్త** ఓ మద్య తరగతి వ్యాపారి భార్య, ఇద్దరు పిల్లలతో ఉన్నదాంట్లో సంతృప్తిగా బతుకుతున్నాడు. ఆ కాలనీలోని ఓ నేత సుమారు ఆరు నెలల క్రితం కలిశాడు. ఫలానా ఆన్‌లైన్ దందా బాగుంది...నేను చాలా పెట్టుబడి పెట్టాను.. లాభాలు వస్తున్నాయి...నువ్వు కూడా పెట్టు...ఎలాంటి టె న్షన్ లేదు.. అంతా తాను చూసుకుంటా..అంటూ తన లా భాల లెక్కలు మొబైల్ చూపించాడు. వచ్చిన వ్యక్తి సమా జంలో వైట్ కాలర్‌గా చలామణి అవుతుండడం వల్ల ఆ మాటలు నమ్మాడు. సదరు వ్యాపారి తొలుత రూ. లక్ష పె ట్టుబడి పెట్టాడు. కొద్ది వారాల తర్వాత రూ. 5 నుంచి 10 లక్షలు పెడితే నెలకు రూ. ఒక లక్ష నుంచి రూ. రెండు లక్షల వరకు వస్తాయని చెప్పడంతో తనకున్న ఓ ప్లాటును విక్రయానికి పెట్టి వచ్చిన అడ్వాన్స్ డబ్బులను మరీ పెట్టు బడి పెట్టాడు. సొంత వ్యాపారం మానేసి ఆన్‌లైన్ దందా లో మునిగాడు. ఇటీవల ఒక్కసారిగా సదరు ఆన్‌లైన్ యా ప్ పనిచేయకపోవడంతో కంగు తిన్నాడు. తనను నమ్మిం చిన సదరు నేతకు కాల్ చేస్తే ఫోన్ ఎత్తడం లేదు. మరో వైపు చైన్ లింక్ పద్ధతిలో తాను డబ్బులు కట్టించిన వారు గంటకోమారు కాల్ చేసి ఒత్తిడి తెస్తున్నారు. ఏం చేయాలో తోచని పరిస్థితిలో సదరు మద్య తరగతి కుటుంబం అల్లా డుతోంది. ఇలా ఒక్కరు, ఇద్దరు కాదు...వందల సంఖ్యలో అ త్యాశకు పోయి తమ శక్తికి మించి అప్పులు చేసి మరీ ఆన్ లైన్ దందాల్లో పెట్టుబడులు పెట్టారు. కనీసం సదరు వ్యా పారాల గురించి ఆరా తీయకుండా రూ. లక్షల్లో పెట్టేశారు.తీరా వాటి గురించి ఇప్పుడిప్పుడు తెలుస్తుండటంతో ఒక్కొ క్కరుగా కుమిలిపోతున


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## పత్తి కొనుగోళ్లు ప్రారంభం

### తలలు పట్టుకుంటున్న పత్తి రైతులు



**మన వార్త** కరీంనగర్ జిల్లా జమ్మికుంట కాటన్ వ్యవసాయ మార్కెట్ యార్డ్‌కు గత వారం నుండి కొత్త పత్తి కొనుగోళ్లు ప్రారంభమయ్యాయి. అయితే..ఇప్పుడు..ఇప్పుడే పత్తి మార్కెట్‌లోకి వస్తుంది. అయితే..పత్తికి కనీస మద్దతు ధరను కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.. క్వింటల్‌కు రూ. 7521 ప్రభుత్వం ప్రకటించింది. అయితే ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు కూడా కొనుగోలు చేయడం లేదని రైతుల నుంచి విమర్శలు వ్యక్తమవుతున్నాయి. నాణ్యత పేరుతో 7 వేల లోపే కొనుగోలు చేస్తున్నట్లు రైతులు పేర్కొన్నారు. అయితే గత సంవత్సరంతో పోలిస్తే పత్తి ధరలు తక్కువగా ఉన్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర రావడం లేదంటూ ఆందోళన చెందుతున్నారు. కూలి రేట్లు పురుగుమందుల ధరలు ఎరువుల ధరలు అధికంగా పెరిగిపోయాయి. అంతేకాకుండా ప్రతికూల వాతావరణంతో దిగుబడి తగ్గింది. మద్దతు ధర రూ. 8 వేల నుంచి 9వేల వరకు ఉండే విధంగా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని రైతుల కోరుతున్నారు. అయితే మార్కెట్లో ఇప్పటికీ సీసీఐ కొనుగోలు ప్రారంభించలేదు. టెండర్లు పూర్తి అయ్యాయని 10 కాటన్ మిల్లులలో సీసీఐ కొనుగోలు వారం రోజుల్లో ప్రారంభిస్తామని అధికారులు చెబుతున్నారు. అయితే ప్రైవేట్ వ్యాపారులు ఇష్టరాజ్యంగా కొనుగోలు చేస్తున్నారు. ఈ ధరతో పెట్టుబడి కూడా రావడం లేదని రైతులు చెబుతున్నారు. మెజారిటీ మార్కెట్లలో ఇంకా పత్తి కొనుగోలు చేయలేదు. పత్తి ధర తగ్గడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వేతనాలను పెంచాలి



**–కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 21 మన వార్త ప్రతినిధి**

సింగరేణి యాజమాన్యం తక్షణమే కాంట్రాక్టు కార్మికుల వేతనాల పెంపుదలపై దృష్టి పెట్టాలని సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్– ఏఐటియుసి కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య డిమాండ్ చేశారు.సోమవారం నాడు కొత్తగూడెం కార్పొరేట్ లో సివిల్ విభాగం వాటర్ సప్లై, హౌస్ కీపింగ్, సివిక్ తదితర విభాగాల కాంట్రాక్ట్ కార్మికుల జనరల్ బాడీ సమావేశాలలో ఆయన పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ లాభాల వాటా చెల్లించిన యాజమాన్యం అంతటితో ఆగకుండా తక్షణమే వేతనాల పెంపుదలకు దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు గుర్తింపు సంఘం ఏఐటియుసి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల పెంపు దలకు సుముఖంగా ఉన్నప్పటికీ సింగరేణి యాజమాన్యం కొంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు.సింగరేణి సంస్థ అభివృద్ధిలో కీలక భూమిక పోషిస్తున్న, అహర్నిశల కష్టపడుతున్న కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల పెంపుదలకు చర్యలు తీసుకోని ఎడల ఆందోళనలు చేపట్ట వలసి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు ఎం చంద్రశేఖర్,కే నరసింహ,వినోద, అనసూర్య,లక్ష్మి, సంజీవరావు,రమణ,అప్పారావు,భాస్కర్,విక్రం, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ



**గంభీరావుపేట అక్టోబర్ 21 ,మన వార్త ప్రతినిధి**

చిన్న మైసన్న దేవవ్వ కు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు యండి హమీద్ సిఎంఆర్ఎఫ్ 23000వేల రూపాయల చెక్కును వారికి అందజేయడం జరిగింది , ఈ మధ్యకాలంలో దేవవ్వ అనారోగ్యంతో ప్రైవేటు హాస్పిటల్లో వైద్యం చేయించుకోవడంతో కొంత డబ్బు ఖర్చయినది, దేవవ్య రాష్ట్ర ప్రభుత్వానికి అర్జీ పెట్టుకోవడం వలన కష్టకాలంలో ఉన్న నిరుపేద కుటుంబానికి చేదోడువాదోడుగా రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 23 వేల రూపాయలు మంజూరు చేసింది, నిరుపేద కుటుంబానికి సహకరించిన సిరిసిల్ల ముద్దుబిడ్డ ఉద్యమ నేత కేకే మహేందర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది, ఈ సందర్భంగా లబ్ధిదారురాలు వారి కుటుంబా సభ్యులు రాష్ట్ర ప్రభుత్వానికి కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు పెద్దలకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమానికి హమీద్ తో పాటు పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ (గౌరీ)శంకర్, అక్క పెల్లి బాలయ్య యువ నాయకులు రాజశేఖర్ లక్కం నాంపల్లి చంద్రం యాదవ్ ఎడబోయిన ప్రభాకర్ ఎగదండి మహేష్ సంతు గౌడ్ మరియు పార్టీ శ్రేణులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి హమీద్ బియ్యం పంపిణీ



**గంభీరావుపేట అక్టోబర్ 21 మన వార్త ప్రతినిధి**

స్థానికుడు కాటిపాపల శంకర్ అనే నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తి గుండెపోటుతో ఈ మధ్యనే చనిపోవడం జరిగింది, మృతునికి ముగ్గురు ఆడపిల్లలు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యండి హమీద్ విషయం తెలుసుకొని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ పార్టీ క్రియాశీల సభ్యుల ద్వారా త్రుణప్రాయంగా 25 కేజీల బియ్యాన్ని మృతుని కుటుంబానికి అందజేయడం జరిగింది, అంతేకాకుండా వారి కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ ఫలాలను అందించే విషయంలో వారి కుటుంబానికి బాసటగా నిలుస్తానని భరోసా ఇవ్వడం జరిగింది, మృతుని కుటుంబ సభ్యులు హమీద్ కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు, ఇట్టి కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు సోషల్ మీడియా కన్వీనర్ (గౌరీ) శంకర్, అక్కపెల్లి బాలయ్య, యువనాయకులు రాజశేఖర్, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ ప్రభాకర్,ఎగదండి మహేష్, చెంద్రంయదవ్ లక్కం నాంపల్లి, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణాకు చెక్ పెట్టిన రెవిన్యూ అధికారులు



**–అనధికారిక ఇసుక ర్యాంపులకు ట్రంచ్ కొట్టిన అధికారులు**

**(బూర్గంపాడు /మనవార్త/21, అక్టోబర్, 24)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలంలో అక్రమ ఇసుక రవాణాకు చెక్ పెట్టేందుకు రంగం సిద్ధం చేశారు.స్థానిక తహసిల్దార్ బూర్గంపాడు ముజాహిద్ ఆదేశాలతో రెవిన్యూ సిబ్బంది బృందాలుగా ఏర్పడి మండలంలో ఉన్నటువంటి గోదావరి మరియు కిన్నెరసాని పరివాహక ప్రాంతాలైన తాళ్ల గొమ్మూరు,బుడ్డగూడెం, ఉప్పుసాక అక్రమ ఇసుక రవాణాకు ఈ మూడు గ్రామాలు పెట్టింది పేరు. ఈరోజు ఎట్టకేలకు రెవెన్యూ అధికారులు అనాధికారిక ఇసుకర్యాంపులను గుర్తించి జెసిబి ల సహాయంతో నది పరివాహక ప్రాంతాలకు వాహనాలు వెళ్లకుండా భారీ కాలువలు తీయడం జరిగింది. ఈ యొక్క కాలువలను ఎవరైనా పూడ్చి అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే స్థానికులు అధికారులకు సమాచారం ఇవ్వాలనిఅన్నారు. అక్రమ ఇసుక రవాణా చేస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని, చట్టం ఎవరికి చుట్టం కాదని,చట్టం తన పని తాను చేసుకుని పోతుందని ఈ సందర్భంగా బూర్గంపాడురెవిన్యూ అధికారులు మీడియా మిత్రులకు తెలిపారు.

# టీచర్ ఎక్సలెన్స్ అవార్డు అందుకున్నప్రభుత్వ ఉపాధ్యాయుడు బలరాం




**జమ్మికుంట, అక్టోబర్ 21( మన వార్త ప్రతినిధి):**

అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా టీచర్ ఎక్సలెన్స్ అవార్డు–2024 కార్యక్రమాన్ని హైదరాబాదుకు చెందిన శారద ఎడ్యుకేషన్ సొసైటీ అండ్ స్కై లైఫ్ ఫౌండేషన్ వారు హైదరాబాదులోని బిర్లా మందిర్ ఆడిటోరియంలో ఆదివారం ఏర్పాటు చేశారు.33 జిల్లాల నుండి టీచర్ ఎక్సలెన్స్ అవార్డుకు ఎన్నిక కాబడిన 50 మంది ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు . జమ్మికుంట మండలంలోని కోరపల్లి ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న గుడిమిల్ల బలరాం ఈ అవార్డుకు ఎంపికైన సందర్భంగా సొసైటీ చైర్మన్ డాక్టర్ పట్నం కమల మనోహర్ మరియు ముఖ్య అతిథులు టీచర్ ఎక్సలెన్స్ అవార్డును ప్రధానం చేస్తూ ఘనంగా నిర్వహించారు. అవార్డు అందుకున్న సందర్భంగా గుడిమిల్ల బలరాం ను జమ్మికుంట మండల విద్యాధికారిని మంతెన హేమలత , కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎస్. సమ్మయ్య , కోరపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంతం రాజిరెడ్డి, ఉపాధ్యాయులు దెబ్బేట రవీందర్, ఎస్ .కుమారి ఉపాధ్యాయుని, ఉపాధ్యాలు అభినందించారు.

# పాత భవనం అవస్థలకు నిలయం




**కమలాపూర్ అక్టోబర్ 21(మనవార్త ప్రతినిధి కళ్యాణ్)**

హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కమలాపూర్ బ్రాంచ్ గత 30 సంవత్సరాలుగా ఒకే బిల్డింగ్ లో కార్యకలాపాలను కొనసాగిస్తుంది కమలాపూర్ మండలం చుట్టూ ఉన్న గ్రామాల ప్రజలు తమ బ్యాంక్ లావాదేవీలను ఉపయోగించుకోవడానికి వందల సంఖ్యలో ఖాతాదారులు బ్యాంకు కి వస్తుంటారు ఖాతాదారులకు సరియైన సదుపాయాలు కల్పించడంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారులు విఫలమయ్యారని ప్రజలు తమ గోడుని వెళ్ళబరిచారు క్యాష్ కౌంటర్ , అసిస్టెంట్ మేనేజర్ క్యాబిన్ ,చెక్ పాసుబుక్ కౌంటర్ లు దగ్గర దగ్గరగా ఉండడం వల్ల ప్రజలు శ్వాస తీసుకునేంత కుడా దూరం లేనంతగా ఇరుకుగా ఉంటుంది ఒకే గదిలో క్యూ పద్ధతిని పాటించిన ఒకరికొకరు తాకుతూ ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు బ్యాంకులో లావాదేవీల సమయంలో చాలా ఇబ్బందులు ఎదురుకుంటున్నాం అని వారు తెలిపారు.బ్యాంకులో కనీసం త్రాగునిటీ సౌకర్యం కుడా లేకపోవడం చాలా బాధాకరణం అని అన్నారు ప్రజల సౌకర్యార్థం మూత్రశాలలు బ్యాంక్ యాజమాన్యం ఏర్పాటు చేయలేదని అదేవిదంగా బ్యాంకు భవనం కమలాపూర్ నుండి హన్మకొండ కి వెళ్లే ప్రధాన దారికి పక్కనే ఉండడం వలన ద్విచక్ర వాహనాలు ఆటోలు కారులలో వచ్చే ఖాతాదారుల వాహనాలను కూడా నిలిపే స్థలం లేకపోవడం వల్ల చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని బ్యాంకుకు వచ్చే ఖాతాదారులు రోడ్డుపై వాహనాలు నిలపడం వల్ల వాహనదారులకు మరియు బాటసారులకు బ్యాంకు వద్ద ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ప్రజలు వాపోతున్నారు. ఈ విషయం పై మీడియా ద్వారా బ్యాంకు ఉన్నత అధికారులకు తెలిసేలా చేయాలని ప్రజలు కోరారు తక్షణమే బ్యాంక్ అధికారులపై తగిన చర్యలు చేపట్టాలని లేనిచో ప్రజలు ఉన్నతాధికారులకు పిర్యాదు చేస్తామని హెచ్చరించారు వెనువెంటనే యూనియన్ బ్యాంక్ కార్యకలాపాలు పాత భవనం నుండి తరలించి ఖాతాదారులకు సరియైన సదుపాయాలతో కూడిన భవనంలోకి మార్చుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# విధుల్లో వీరమరణం పొందిన పోలీసు కుటుంబాలకు కోటి రూపాయలు సీఎం రేవంత్ రెడ్డి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 21 ( మన వార్తా ప్రతినిధి)**

హైదరాబాద్: పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా గోషామహల్ స్టేడియంలో ఈరోజు పోలీస్ ఫ్లాగ్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ముఖ్య అతిథిగా హాజరై పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, మాట్లాడు తూ.విధి నిర్వహణలో వీరమరణం పొందిన పోలీసుల కుటుంబాలకు రూ.1 కోటి నష్టపరిహారం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. విధుల్లో వీర మరణం పొందిన పోలీస్ కుటుంబా లకు ఇకపై రూ.కోటి నష్ట పరిహారం ఇస్తామని తెలిపారు. కానిస్టేబుల్, హెడ్ కానిస్టే బుల్ కోటిరూపాయలుఅందజేస్తామన్నారు. క్రిమినల్స్ తో పోలీసులు ఫ్రెండ్లీ గా ఉండడం కాదన్నారు. బాధితులతో ఫ్రెండ్లీ గా ఉండాలి.క్రిమినల్స్ విషయంలో పోలీసులు కఠినంగావ్యవహరించాలన్న రు. పోలీస్ కుటుంబాలు కోసం యంగ్ ఇండియా స్కూల్ ను ఈరోజు ప్రారంభిస్తున్నా మన్నారు. 50 ఎకరాల విస్తీ ర్ణం లో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.ఈరోజు పునాది వేస్తున్నా మన్నారు. వచ్చే అకాడమీ నుండి విద్యా సంస్థ ప్రారం భిస్తున్నామని తెలిపారు. నేరగాళ్ల పట్ల కఠినంగా వ్యవహారిం చాలన్నారు. పోలీస్ సమస్యలు ఏము న్నా నా దగ్గరికి తీసుకువస్తే నేను పరిష్కరిస్తానని తెలిపారు. అనంతరం విధి నిర్వహణ లో ప్రాణాలు కోల్పోయిన గ్రేహౌండ్ అది ప్రవీణ్ జూని యర్ కమాండర్ కుటుంబ సభ్యులను పరామర్శిం చారు. కుటుంబానికి ప్రభుత్వం అండగా వుంటుందని తెలిపారు. తెలంగాణ డీజీపీ జితేందర్ మట్లాడుతూ.దేశం కోసం ప్రాణాలు అర్పించిన అమర వీరులను స్మరించుకోవడం మన బాధ్యత అన్నారు. దేశ వ్యాప్తంగా ఈ ఏడాది మొత్తం 214 మంది పోలీసులు అమరులు అయ్యారని తెలిపారు. తెలంగాణ రాష్టం నుండి 1 పోలీస్ అధికారి ప్రాణాలు కోల్పోయారన్నారు. అదే ప్రవీణ్ అనే కానిస్టేబుల్ అమరుడు అయ్యాడని తెలిపారు. వారి కుటుంబానికి ప్రభు త్వం అన్ని విధాలుగా సహా సహకారాలు అందించిందని తెలిపారు. తెలంగాణ పోలీస్ శాఖ శాంతి భద్రతల విషయంలో ఎక్కడ రాజీ పడడం లేదన్నారు. సైబర్ సెక్యూరిటీ వింగ్ ఏర్పాటు వాటికి కావాల్సి సౌకర్యాలు అన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలిపారు. సైబర్ నేరాలను అరికట్టడం లో తెలంగాణ పోలీస్ శాఖ ముందు వరుసలో ఉందని తెలిపారు.

# దళితబంధు రెండవ విడత నిధులు విడుదల చేయాలని ప్రజావాణి లో వినతి..



**జమ్మికుంట, అక్టోబర్ 21( మన వార్త ప్రతినిధి):**

దళితబంధు రెండవ విడత నిధులు విడుదల చేయాలని లబ్ధి దారులు ప్రజావాణిలో వినతి పత్రాన్ని అందజేశారు.

దళితబంధు సాధన సమితి ఆధ్వర్యంలో హుజురాబాద్ నియోజకవర్గం నుండి సుమారుగా 200మంది బాధితుల లబ్ధి దారులు కరీంనగర్ ప్రజావాణి లో వినతి పత్రాన్ని అందజేశారు.దళితబంధు రెండవ విడత పై కాంగ్రెస్ ప్రభుత్వం గత 10నెలల నుండి ఇప్పటివరకు ఏలాంటి స్పష్టత ఇవ్వకుండా దళితులను చిన్నచూపు చూస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.హుజురాబాద్ నియోజకవర్గంలో సుమారు 4900 పైగా బాధితులు ఉన్నారు, రెండవ విడత నిధులు విడుదల పై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయకపోవడం తో చాలామంది దళిత కుటుంబాలు రోడ్డున పడే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నెల 26వ తేదీన తెలంగాణ రాష్ట ప్రభుత్వం నిర్వహించే క్యాబినెట్ సమావేశంలో దళితబంధు రెండవ విడత నిధులపై స్పష్టమైన ప్రకటన చేసేలాగా జిల్లా కలెక్టర్ అధికారుల దృష్టికి మరియు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని ప్రజావాణి లో వినతిపత్రం అందించినట్లు తెలిపారు. క్యాబినెట్ సమావేశంలో దళితబంద్ పై ప్రకటన చేయకుంటే రానున్న రోజుల్లో రాష్టంలో ఉన్న దళితులందరిని ఏకం చేసి సచివాలయం ముట్టడి చేయడానికి దళితులు అంత సిద్ధంగా ఉన్నారని ప్రభుత్వనికి హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో దళితబంధు సాధన సమితి సభ్యులు మరియు నియోజకవర్గంలోని బాధితులు పాల్గొన్నారు.

# శాతవాహన వీసీ ని కలిసిన బీసీ నాయకులు..



**కరీంనగర్, అక్టోబర్ 21( మన వార్త ప్రతినిధి):**

శాతవాహన నూతన వీసీ ని బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు , జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ లు మర్యాద పూర్వకంగా కలిశారు. సోమవారం శాతవాహన యూనివర్సిటీ నూతన వైస్ ఛాన్సలర్ గా బాధ్యతలు చేపట్టిన ఉమేష్ కుమార్ కు శాలువా కప్పి పూల బొకే ఇచ్చి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు వీసీ తో మాట్లాడుతూ యూనివర్సిటీ పరిదిలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలలు, బి.ఎడ్ మరియు ఎమ్.ఎడ్ కళాశాలలు ఏర్పాటు చేయాలని కోరారు.అలాగే జాబ్ ఓరియెంటెడ్ కోర్సు లు ఏర్పాటు చేయాలని కోరారు.

# నిర్ణీత గడువులోగా ప్రజావాణి దరఖాస్తులు పరిష్కరించాలి



**రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ –21 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**

ప్రజావాణిలో వచ్చే ప్రతి దరఖాస్తును నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియం లో సోమవారం ప్రజావాణి నిర్వహించి, ప్రజల నుంచి దరఖాస్తులు కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రజావాణి ద్వారా వచ్చే అర్జీల పరిష్కారంలో జాప్యం వద్దని పేర్కొన్నారు. మొత్తం 149 దరఖాస్తులు రాగా, రెవెన్యూ శాఖకు 76, సిరిసిల్ల మున్సిపల్ కు 18 ,విద్యా శాఖకు, జిల్లా వైద్యాధికారి, ఎస్డీసీ, డీఆర్డీఓకు 6, జిల్లా పౌర సరఫరాల శాఖ, వ్యవసాయ శాఖ కు 4, ఉపాధి కల్పన శాఖకు 3, ఎస్సీ కార్పొరేషన్, ఎంపీడీవో తంగళ్ళపల్లి, ఎల్లారెడ్డిపేట, ఇల్లంతకుంట, కోనరావుపేట, సెస్ శాఖకు రెండు చొప్పున, ఏడీ సర్వే, మైన్స్, అటవీశాఖ, ఎల్ డీఎం, డీ ఎస్ సీ డీ ఓ, దేవాదాయ శాఖ ఒకటి చొప్పున వచ్చాయి.ఇక్కడ అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, డీఆర్డీఓ శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ జి ఎఫ్ అండర్ 14 లో మెడల్స్ సాధించిన కిడ్స్ కాన్వెంట్ స్కూల్



**వేములవాడ అక్టోబర్ 21 ( మన వార్త ప్రతినిధి నందు రావు )**
ఉమ్మడి కరీంనగర్ జిల్లా అండర్ 14 ఎస్జిఎఫ్ పోటీలలో కిడ్స్ కాన్వెంట్ స్కూల్ కు చెందిన 9వ తరగతి చదువుతున్న ఉప్పుల పవన్ రాజ్ కు సిల్వర్ మెడల్, ఆరవ తరగతి చదువుతున్న జట్టి శ్రీనిధికి బ్రౌంజ్ మెడల్ ,పోకల అనన్య కు సిల్వర్ మెడల్ సాధించారు ఈ మెడల్స్ గోదావరిఖని ఏ ఎస్ పి రమేష్ చేతుల మీదుగా అందుకోవడం జరిగింది తమ స్కూల్ పిల్లలకు మెడల్స్ రావడం సంతోషంగా ఉంది అని కరస్పాండెంట్ నరాల దేవేందర్, ప్రిన్సిపాల్ దరక్షన్ వసూపియా సంతోషం వ్యక్తం చేశారు.

## ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం షట్టర్లు మూసివేసి రైతుల నిరసన



**గండీడ్ . అక్టోబర్ 21. (మన వార్త ప్రతినిధి ):** గండీడ్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో పెద్ద ఎత్తున అక్రమాలు చోటు చేసుకున్నాయని రైతులు పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు. సోమవారం ఉమ్మడి మండలంలోని రైతులు గండీడ్ ప్రాథమిక వ్యవసాయ సహకా ర సంఘం చేరుకొని ఆందోళన చేశారు. సిబ్బందిని నిలదీశారు. బయటకి పంపించి షట్టర్లు మూసి తమ ఆందోళన కొనసాగించారు. రైతులు మాట్లాడుతూ తమ పేరున పిఎసిఎస్ లో ఖాతా లేకున్నప్పటికీ రుణం పొందినట్లు మెసేజ్ వస్తువులు వస్తున్నాయని, చనిపోయిన వారి పేరున సైతం రుణం రెన్యువల్ చేయడం మాఫీ కావడం లాంటివి జరుగుతున్నాయని అన్నారు. పిఎసిఎస్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ నేను వచ్చిన తర్వాత ఎలాంటి ఒక తొక్కలు జరగలేదని సిబ్బంది నిర్లక్ష్యం సహించేది లేదని రైతులకు న్యాయం జరిగేలా చూస్తానని అన్నారు.

## విలాసాగర్ లో బీ జె పి సభ్యత్వాల నమోదు..



**జమ్మికుంట, అక్టోబర్ 21( మన వార్త ప్రతినిధి):**
బిజెపి ఆన్లైన్ సభ్యత్వం నమోదు కార్యక్రమంలో భాగంగా జమ్మికుంట మండలం విలాసాగర్ గ్రామంలో పోలింగ్ బూత్ అధ్యక్షుడు లింగమూర్తి ఆధ్వర్యంలో సభ్యత్వాలు చేశారు. జమ్మికుంట మాజీ జెడ్పిటిసి శ్రీరామ్ శ్యామ్, బిజెపి మండల అధ్యక్షుడు సంపెల్లి సంపత్ రావు, సభ్యత మండల కోఆర్డినేటర్ ఆకుల రాజేందర్, శీలం శ్రీనివాస్, దేవులపల్లి నవీన్, ఎంగిలి ప్రభాకర్, ముంజల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపన్న హస్తం కోసం ఎదురు చూపు..

**జమ్మికుంట, అక్టోబర్ 21( మన వార్త ప్రతినిధి):**



జమ్మికుంట పట్టణానికి చెందిన తులసి రాజేందర్ దుర్గ దంపతుల చిన్న కుమారుడు తులసి రఘురామ్ శర్మ మాచనపల్లి గ్రామ పరిదిలోని ఎడ్లపల్లె పట్టణంలోని శ్రీ అభాయాంజనేయస్వామి దేవాలయంలో ధూప దీప నైవేద్య అర్చకులుగా పనిచేస్తున్నారు. గత 10రోజులక్రింతం అతడు తీవ్ర అనారోగ్యానికి గురిఅయి జీ.బీ.ఎస్ .గులియన్ బేరో సింద్రోమ్ వ్యాదిగా యశోదా హాస్పటల్ వైద్యులు తెలిపారు. ప్రాణాపాయ స్తితిలో ఉన్న అతని చికిత్సకై 20లక్షల వరకు అవుతుందని అంత ఖర్చు పెట్టుకునే స్తోమత లేకపోవడం వలన దాతల ఆర్థిక సహాయం కోసం ఎదురు చూస్తున్న తల్లిదండ్రులు ఫోన్ పే నం9573444432తులసి రఘురామ్ శర్మ

## పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం



**రాజన్న సిరిసిల్ల అక్టోబర్ 21 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)**
పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (పోలీస్ ఫ్లాగ్ డే)సందర్భంగా 17వ బెటాలియన్ సర్దాపూర్ నందు నిర్వహించిన స్మృతి పరేడ్లి కార్యక్రమంలో 17వ పోలీస్ బెటాలియన్ కమాండెంట్ ముఖ్య అతిథిగా పాల్గొని విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసులకు నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా కమాండెంట్ మాట్లాడుతూ 1959 వ సంవత్సరంలో భారత్ చైనా సరిహద్దులో విధి నిర్వహణలో అమరులైన భారత పోలీసులను స్మరించుకుంటూ దానికి గుర్తుగా ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల దినోత్సవం నిర్వహించుకుంటామని తెలిపారు. అమరులైన పోలీసుల సేవల్ని కొనియాడారు. విధి నిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలు మనకు స్ఫూర్తి అన్నారు. పగలు రాత్రి తేడా లేకుండా సమాజంలో శాంతి భద్రతలను కాపాడుతూ అవసరమైతే ప్రాణత్యాగం చేయడానికి కూడా పోలీసులు వెనుకాడరని కొనియాడారు. తీవ్రవాదం, ఉగ్రవాదం, మతతత్వ దోరణిలో సంఘ విద్రోహక శక్తులు హింసలకు పాల్పడుతున్నాయని.. ఇలాంటి శక్తుల్ని ఎదుర్కొంటూ ఎందరో పోలీసు సోదరులు వీరమరణం పొందారన్నారు. పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివని అన్నారు. పోలీసుల అమరత్వం నుంచి స్ఫూర్తిని, ప్రేరణ పొందుతున్నామన్నారు. పోలీసు అంటేనే పట్టుదల, ఓర్పు, సహనమని శాంతి భద్రతలు కాపాడేందుకు వారు చేసే కృషి మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ శ్రీ ఉదయ్ భాస్కర్ , అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీమతి ప్రమీల ,అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరుల త్యాగనిరతి ఫలితమే నేడు కనిపిస్తున్న శాంతి



**–సౌభ్రాతృత్వం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా.....**
**వేములవాడ అక్టోబర్ 21( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
పోలీస్ అమరవీరుల త్యాగాలు స్మరిస్తూ వారి ఆశయాలు కొనసాగిద్దాం:జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్. పోలీస్ అమరుల త్యాగాన్ని స్మరిస్తూ నివాళులు,వారి కుటుంబ సభ్యులకు జిల్లా కలెక్టర్, ఎస్పీ పరామర్శ. అమరుల త్యాగాలు,ఆశయాల సాధన దిశగా ముందుకు సాగాలని,ప్రజల కోసం తమ ప్రాణాలను సైతం ఫణంగా పెట్టిన పోలీస్ అమరవీరుల త్యాగనిరతి ఫలితమే నేడు కనిపిస్తున్న శాంతి, సౌభ్రాతృత్వం అని జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ అన్నారు. జిల్లా పరిధిలోని చందుర్తి మండలం లింగంపెట గ్రామ శివారులో గల అమరవీరుల స్తూపం వద్ద అమరవీరుల కుటుంబ సభ్యులు,పోలీస్ అధికారులతో కలసి నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ.రాజన్న సిరిసిల్ల జిల్లాలో అంతర్గత భద్రత పరిరక్షణ విధుల్లో 08 మందికి పైగా పోలీసులు అసువులు బాసారని,వారి త్యాగ ఫలం వల్లే గతం కంటే ప్రస్తుత పరిస్థితి మెరుగ్గా ఉందని,పోలీసుల త్యాగనిరతిని నిరంతరం మననం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇట్టి కార్యక్రమానికి హాజరైన త్యాగమూర్తుల కుటుంబాల సభ్యులతో మాట్లాడి వారి కుటుంబ పరిస్థితులు వారి యొక్క సమస్యలను అడిగి వారు చెప్పిన సమస్యలను సాద్యమైన%త తొందరగా పరిష్కరిస్తాం అని హామీ ఇచ్చి అమరవీరుల కుటుంబాలకు జ్ఞాపికలను అందించిన కలెక్టర్,ఎస్పి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. పోలీసు అమరుల త్యాగం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని,ప్రజావసరాల కోసం, సంరక్షణ కోసం ఏర్పడ్డ వ్యవస్థ పోలీస్ వ్యవస్థ అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు దేశ అంతర్గత భద్రత ప్రజల రక్షణ, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ ఇలా ప్రతి సందర్భాల్లోనూ పోలీస్ వ్యవస్థ చాలా కీలకంగా పని చేస్తుందన్నారు. శాంతిభద్రతలు సక్రమంగా ఉంటే మారుమూల గ్రామాలకు కూడా అభివృద్ధి సాధ్యమవుతుందని కలెక్టర్ తెలిపారు. అక్టోబర్ 21 నుంచి 31 వరకు జాతీయ ఐక్యత కోసం ప్రజలకు పోలీసులు మరింత చేరువయ్యేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని కలెక్టర్ అన్నారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ. రన్,ఓపెన్ హౌస్, వ్యాసరచన పోటీలు, ఫోటో, వీడియో పోటీలు నిర్వహించడం జరుగుతుందని,పోలీస్ అమరవీరుల కుటుంబాలకు దగ్గరికి వెళ్లి వారి త్యాగాలకు గుర్తుగా నివాళులు అర్పించడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, అదనపు ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీ మురళి కృష్ణ, సి.ఐ లు,ఆర్.ఐ లు, ఎస్.ఐ లు, సిబ్బంది అమరుల కుటుంబ సభ్యులు, తదితరులు, పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డ్ కోసం జిల్లా కలెక్టర్ తో కలిసి స్థలాన్ని పరిశీలించిన ప్రభుత్వ విప్



**వేములవాడ అక్టోబర్ 21 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
వేములవాడ రూరల్ మండలం మర్రిపల్లి గ్రామంలో మార్కెట్ యార్డ్ కోసం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో కలసి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్థల పరిశీలన చేశారు. ప్రభుత్వ విప్ కామెంట్స్ రైతు ఆమోదయోగ్యమైన అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నాం. రైతులకు అనుగుణంగా ఉండేందుకు ప్రస్తుతం వేములవాడలో కొనసాగుతున్న మార్కెట్ యార్డ్ ను మర్రిపల్లిలో ప్రధాన రోడ్డుకు అనుకొని ఉన్న విశాలమైన స్థలంలోకి మార్చేందుకు రెవెన్యూ , ఇంజనీరింగ్, మార్కెటింగ్ తదితర శాఖల అధికారులతో కలిసి స్థల పరిశీలన చేయడం జరిగింది.రైతులతో పాటు సామాన్య ప్రజలు, క్రీడాకారుల అవసరాల కోసం వ్యవసాయ మార్కెట్ కు అనుసంధానంగా వేములవాడలో ఉన్న మిని స్టేడియం వలే ఇక్కడ విశాల విస్తీర్ణంలో మినీ స్టేడియం, క్రికెట్ గ్రౌండ్ నిర్మాణానికి కృషి చేస్తాం. ప్రజా అవసరాలు తీర్చేలా భూములు అభివృద్ధి చేసేందుకే మొదటి ప్రాధాన్యత. ప్రస్తుత అవసరాలతో పాటు భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ భూములను అన్ని రకాలుగా అభివృద్ధి చేసేలా చర్యలు చేపడతాం. భూమిని ఎలా అభివృద్ధి చేయాలనే దానిపై అధికారులతో చర్చించి పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తాం.

## జాతీయ ఆదివాసి పాస్టర్స్ ఐక్యవేదిక అధ్యక్షులు మెండి భాస్కర్



**(బూర్గంపాడు మనవార్త,21, అక్టోబర్, 24)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం వేపలగడ్డ గ్రామంలో నూతనంగా జాతీయ ఆదివాసి పాస్టర్స్ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాస్టర్స్ అధ్యక్షులు మెండి భాస్కర్ మాట్లాడుతూ అన్ని రంగాల్లో ఆదివాసులు వెనుకబడ్డ సంగతి అందరికీ విదితమే, ఆదివాసులు మారుమూల గిరిజన ప్రాంతాల్లో నివసిస్తూ ఆకు అలమతింటూ జీవనం సాగిస్తుంటారు. పేదరికం గిరిజన ప్రజల పట్ల ఒక శాపంగా మారిందని, అక్షరాస్యతకు ఆమడ దూరంలో ఉంటూ వెనకబడిన తరగతులుగా గిరిజనులు తరతరాలుగా అభివృద్ధిని నోచుకోకుండా చెట్టుకొకరు, పుట్టకొకరుగా ఉంటూ జీవితం గడిపేస్తుంటారు. గిరిజనులను చైతన్య వంతులుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ఆదివాసి గిరిజన పాస్టర్స్ వేపలగడ్డలో ఐక్యవేదికగా ఏర్పాటు చేసుకొని గిరిజనుల ఐక్యతనుచాటారు. ఇటీవలే కొంతకాలంగా క్రిస్టియన్ చర్చిలపై మరియు పాస్టర్స్ పై భౌతికంగా జరుగుతున్న దాడులను ముక్తకంఠంతో ఖండించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మెండి భాస్కర్,ఉపాధ్యక్షులు గట్టుపల్లి తిమోతి (ములుగు), సెక్రెటరీ కొండ్రు శ్యాంబాబు (దమ్మపేట), జాయింట్ సెక్రెటరీ కె బాబురావు అదిలాబాద్,ట్రెజరర్ కంగాల పౌలు చర్ల,కమిటీ మెంబర్స్ తాటి మహేష్,మడకం ప్రసాద్, ఉబ్బ. ఇస్సాక్, తాటి నతనీయేలులను ఈ సందర్భంగా అభినందించారు. నూతనంగా ఎన్నుకోబడిన తెలంగాణ రాష్ట్ర కమిటీ పాస్టర్స్ ఐక్యవేదికకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన జాతీయ ఆదివాసి పాస్టర్స్ ఐక్యవేదిక నాయకులు, అధ్యక్షులు కురసం నిరీక్షణ రావు,సెక్రటరీ మడవి ఎలీషా, నూప సామ్యేల్రాజు, మరియు జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, మండల నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మెండి భాస్కర్ కృతజ్ఞతలు తెలిపారు.

## మల్లు పల్లె రాజేశ్వరరావు నగర్ నాగంపేట గ్రామాల్లో వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**గంభీరావుపేట అక్టోబర్ 21 మన వార్త ప్రతినిధి**
మండల కేంద్రంలోని నాగంపేట మల్లు పల్లె రాజేశ్వరరావు నగర్ గ్రామాలలోని వడ్ల కొనుగోలు కేంద్రాలను గంభీరావుపేట మండల మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ తిరుపతి చేతుల మీదుగా మూడు గ్రామాలలోని కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగింది కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కొమిరిశెట్టి తిరుపతి సీఈవో సందుపట్ల రాజిరెడ్డి సింగిల్ విండో మరియు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మద్దుల రమణ మల్లారెడ్డి రాగుల అంజిరెడ్డి మల్యాల రాజ వీర బొన్ల సత్యం జంగంపల్లి గంగరాజు గౌడ్ మాజీ సముద్ర లింగాపూర్ ఎంపీటీసీ ఇడిగి పరుశరాములు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిట్ల వెంకటి ఎర్ర కిషన్ గౌడ్ కాపుర వేణి బాలయ్య ముచ్చ ఆనందం మరాఠీ భూదయ్య జంగంశేఖర్ గడ్డి హరీష్ పిట్ల బాబు గొల్లెని నర్సింలు బాదావత్ రాజు నాయక్ వివిధ గ్రామాల రైతులు హమాలీలు తదితరులు పాల్గొన్నారు

## తాండ్ర గ్రామంలో సిసి రోడ్డుకు శంకుస్థాపన చేసిన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**అక్టోబర్ 21 మన వార్త ప్రతినిధి**
కల్వకుర్తి పట్టణంలోని తాండ్ర గ్రామంలో ఈరోజు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సీసీ రోడ్డును శంకుస్థాపన చేసి ప్రారంభించారు. ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కాయితీ ఆశాదిత్ రెడ్డి. బ్యాండ్ బాజాలతో కోలాటాలతో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి స్వాగతం పలుకుతూ తాండ్ర గ్రామంలో సీసీ రోడ్డు కు టెంకాయలు కొట్టి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ తాండ్ర గ్రామ అభివృద్ధి కోసం రాత్రి పగలు అని తేడా లేకుండా కష్టపడుతున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కాయితి ఆశాదిత్ రెడ్డి అని తాండ్ర గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందని అలాగే తన గెలుపు కోసం పాటుపడ్డాడని తాండ్ర గ్రామంలో తమ సొంత ఖర్చులతో రోడ్డు వేయడం ఎంతో గొప్ప విషయమని కాంగ్రెస్ పార్టీ తరఫున తాండ్ర గ్రామంలో ఈరోజు సిసి రోడ్డు పనులుప్రారంభించడం జరిగిందని తాండ్ర గ్రామఅభివృద్ధికోసంతనుపాటుపడతానని ఆయన అన్నారు. ఈ సందర్భంగా కాయితీ ఆశాదిప్ రెడ్డి మాట్లాడుతూ సమాజమే దేవాలయం ప్రజలే నా దేవుళ్ళు అని తన తండ్రి నేర్పిన బాటలో ప్రజలకు సేవలు చేస్తున్నానని ఈరోజు తమ గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి ఘన స్వాగతం పలుకుతూ తాండ్ర గ్రామాము లోని పలు ప్రధాన సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో సాయి రెడ్డి.కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాయితీ విజయ్ కుమార్ రెడ్డి. జయసింహారెడ్డి.అశోక్. తాండ్ర గ్రామ వార్డ్ మెంబర్స్. కాంగ్రెస్ పార్టీ నాయకులు తాండ్ర గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన రాజన్న ఆలయం...



**వేములవాడ అక్టోబర్ 21 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)** కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారమైన వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి ఆలయానికి సోమవారం భక్తులు పోటెత్తారు. స్వామి వారికి ఇష్టమైన సోమవారం కావడంతో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు రావడంతో ధర్మ దర్శనంలో భక్తులకు ఇబ్బందులు లేకుండా ఆలయ అధికారులు పర్యవేక్షిస్తున్నారు. ముందుగా స్వామి వారి ఇష్టమైన కోడె మొక్కులతో పాటు ఇతర మొక్కులు చెల్లించుకున్నారు.


## పెద్దమ్మ గుడి నిర్మాణానికి ప్రభుత్వ భూమిని కేటాయించాలి



**శంకరపట్నం,అక్టోబర్ 21(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** శంకరపట్నం మండలం కొత్తగట్టు గ్రామంలోని పెద్దమ్మ దేవాలయ నిర్మాణానికి ప్రభుత్వ భూమిని కేటాయించాలని మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నాయకులు సోమవారం కరీంనగర్ ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు. జాతీయ రహదారి విస్తరణ పనులలో భాగంగా కొత్తగట్టు లోని ముదిరాజ్ కులస్తులకు చెందిన పెద్దమ్మ గుడి పోవడం జరిగింది. దేవాలయానికి దగ్గరలో ఉన్న ప్రభుత్వ భూమిని గుడి నిర్మాణానికి కేటాయించాలని వినతిపత్రంలో కోరారు. ఇప్పటివరకు దేవుని విగ్రహాలకు నష్టపరిహారం అందలేదని, నష్ట పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు ఎడ్ల తిరుపతి, ఉపాధ్యక్షులు పప్పు రాజు, కార్యదర్శి పిట్టల సమ్మయ్య, డైరెక్టర్ ఎడ్ల సంపత్ మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## సముద్రాన్ని తలపిన తిరుమల జంక్షన్ రోడ్డు





**హన్మకొండ అక్టోబర్ 21(మనవార్తప్రతినిధి కోడెపాక(శ్రీకాంత్)**:సోమవారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి హన్మకొండ లోని 57 వ డివిజన్ తిరుమల జంక్షన్ నుండి అంబేద్కర్ భవన్ వరకు రోడ్లు జలమయం అయ్యాయి ఆ భారీ వరదకు రెండు బైకులు, ఒక కారు లు కొట్టుకపోయయి. అటుగా వచ్చిన ప్రయాణికులు చాలా ఇబ్బంది పడ్డారు కాలనీ వాసులు మాట్లాడుతూ ఇలాంటి సంఘటనలు మరల జరగకుండా ఉండాలని కాలనీ వాసులు వాపోయారు.

## యువకుడు అదృశ్యం...



**గంభీరావుపేట అక్టోబర్ 21 మన వార్త ప్రతినిధి** గంభీరావుపేట గ్రామం తేదీ 20-10-2024 రోజున దోసెల గూడెం కు చెందిన బరిగెల బాబు , చిన్న రాములు వయసు ,25 అను వ్యక్తి 19వ తారీఖు రోజున రాత్రి 8 గంటలకు తన తల్లిదండ్రులకు మరల వస్తానని చెప్పి ఇంటి నుండి వెళ్లి మరల తిరిగి రాలేదని తన సోదరుడు బరిగుల సోమేష్ గంభీరావుపేట పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేసినాడు బాబు ఇంటి నుంచి వెళ్లినప్పుడు గోధుమ కలర్ టీషర్ట్ మరియు గ్రీన్ కలర్ ప్యాంటు వేసుకొని ఉ న్నాడు ఎవరికైనా కనబడితే గంభీరావుపేట ఎస్సై శివకుమార్ కి తెలుపగలరు

## జర్నలిస్టుల ఆరోగ్య పథకాన్ని అమలు చేయండి



**- మంత్రి దామోదర రాజనరసింహాతో టీయూడబ్ల్యూజే భేటీ.**

**తెలంగాణ స్టేట్ ఇన్చార్జి భాస్కర్ చారి,అక్టోబర్21,(మనవార్త).** గత ఐదేళ్ల నుండి రాష్ట్రంలో జర్నలిస్ట్స్ హెల్త్ స్కీం సక్రమంగా అమలుకాక పోవడంతో జర్నలిస్టులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని,వెంటనే అది అమలయ్యేలా పగడ్బందీ చర్యలు చేపట్టాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సి. దామోదర రాజనర్సింహాను తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) కోరింది. మంగళవారం నాడు టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు కే. విరాహత్ అలీ నేతృత్వంలో ప్రతినిధి బృందం బంజారా హిల్స్ లోని ఆరోగ్యశ్రీ కార్యాలయంలో, మంత్రి దామోదర రాజనర్సింహాను, రాష్ట్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ సంచాలకులు ఆర్.వి.కర్ణన్ ను కలిసి జర్నలిస్టుల ఆరోగ్య పథకం అమలుపై చర్చింది. గత బిఆర్ఎస్ ప్రభుత్వం, ప్రభుత్వ ఉద్యోగులతో పాటు జర్నలిస్టులకు ఈజేఎచ్ పథకాన్ని ప్రవేశపెట్టి,హెల్త్ కార్డులు జారీ చేయగా,ఆ పథకం 2019వరకు సక్రమంగా పనిచేసిందని విరాహత్ అలీ తెలిపారు. కారణాలు ఏమిటో తెలియదు కానీ గత ఐదేళ్లుగా వైద్యం కోసం జర్నలిస్టులు కార్పొరేట్ ఆసుపత్రులకెళ్తే హెల్త్ కార్డులను తిరస్కరిస్తున్నారని ఆయన మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఐదేళ్ల కాలంలో వివిధ ప్రమాదాలు, కరోనా కాటు, ఆయా వ్యాధులకు గురై రాష్ట్రంలో దాదాపు 300మంది జర్నలిస్టులు అకాలమరణానికి గురైనట్లు ఆయన తెలిపారు. పథకం అమలుకాక పోవడంతో పలువురు జర్నలిస్టులు అప్పులు చేసి చికిత్స పొందుతున్నట్లు ఆయన విచారం వ్యక్తం చేశారు. వెంటనే ఆరోగ్య పథకాన్ని పునరుద్ధరించి జర్నలిస్టులకు ఆరోగ్య భద్రతా కల్పించాలని మంత్రి దామోదర రాజానరసింహాను కోరారు. మంత్రిని కలిసిన టీయూడబ్ల్యూజే ప్రతినిధి బృందంలో రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కల్మూరి రాములు, రాష్ట్ర కార్యదర్శులు వరకాల యాదగిరి, కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి,రాష్ట్ర కోశాధికారి మోతె వెంకట్ రెడ్డి,హెల్త్ కమిటీ కన్వీనర్ ఏ.రాజేష్, ఎచ్యు జే అధ్యక్షుడు శిగా శంకర్ గౌడ్ లు ఉన్నారు.త్వరలో ఉన్నత స్తాయి సమావేశం-మంత్రి దామోదర రాజనరసింహాఆరోగ్య పథకం విషయంలో జర్నలిస్టులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వ ఉద్యోగులతో పాటు జర్నలిస్టులకు ఆరోగ్య పథకాన్ని పటిష్టంగా అమలుచేసే విషయంలో త్వరలో శాఖా పరంగా ఉన్నత స్థాయి సమావేశాన్ని నిర్వహించి చర్చిస్తామని టీయూడబ్ల్యూజే ప్రతినిధి బృందానికి మంత్రి దామోదర రాజనరసింహా హామీ ఇచ్చారు.ఈ పథకాన్ని ట్రస్ట్ ద్వారనైనా,థర్డ్ పార్టీ ఏజెన్సీల ద్వారనైనా నిర్వహించేందుకు ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు తెలిపారు.

## వీర్నపల్లి పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్




**వీర్నపల్లి అక్టోబర్ 21 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )** వార్షిక తనిఖీల్లో భాగంగా ఈ రోజు వీర్నపల్లి పోలీస్ స్టేషన్ తనిఖీ చేసి స్టేషన్ పరిసరాలు, స్టేషన్ రికార్డ్స్ ,వర్టికల్స్ అమలు తీరు,స్టేషన్ లో విధులు నిర్వహించే సిబ్బంది కిట్ ఆర్టికల్స్, పెండింగ్లో ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల సి.డి ఫైల్స్ లను తనిఖీ చేసి స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుల విషయంలో వెంటనే స్పందించి విచారణ చేపట్టి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. అధికారులు,సిబ్బందికి అంకితభావంతో విధులను నిర్వర్తించాలన్నారు.నేరాల నియంత్రణకై పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో విజిబుల్ పోలీసింగ్ అమలు చేయాలని,విలేజ్ పోలీస్ అధికారులు తమకు కేటాయించిన గ్రామాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని గ్రామాల్లో తరచు పర్యటిస్తూ ప్రజలతో సస్సంబంధాలు కలిగి ఉండాలని, గ్రామాలకు సంబంధించిన పూర్తి సమాచారం విపివో ల దగ్గర ఉండాలని ఏదైనా సంఘటనలు జరిగితే వెంటనే ఉన్నత అధికారులకు తెలియజేయాలన్నారు.బ్లూ కోల్ట్ సిబ్బంది డయల్ 100 కాల్ రాగానే వెంటనే స్పందించి సంఘటన స్థలానికి చేరుకొని సమస్యలు పరిష్కరించాలని, రాత్రి సమయాల్లో విధులు నిర్వర్తించే బ్లూ కోల్ట్, పెట్రో కార్ సిబ్బంది పోలీస్ స్టేషన్ పరిధిలోని పాత నేరస్తులు, సస్పెక్ట్ లు, రౌడీ షీటర్లపై నిఘాను ఉంచాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి అక్రమ రవాణా,సేవించడం వంటి వాటిపై , అసాంఘిక కార్యకలాపాలపై నిరంతరం నిఘా ఉంచుతూ కట్టడి చేయాలన్నారు.ఎస్పీ వెంట సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ ఎల్లగౌడ్, సిబ్బంది ఉన్నారు.

## వేములవాడలోని ఓ ఇంట్లో చొరబడి బంగారు ఆభరణాలు ఎత్తుకువెళ్ళిన దొంగ



**-దొంగ ఆచూకీ తెలిపిన వారికి 5వేల రూపాయల పారితోషికం..**

**వేములవాడ అక్టోబర్ 21 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)** వేములవాడ తేదీ 19-10-24 రోజున మధ్యాహ్న సమయంలో వేములవాడ పట్టణ పరిధిలోగల మటన్ మార్కెట్ ఏరియాలో ఒక గుర్తు తెలియని వ్యక్తి ఇంట్లోకి ప్రవేశించి బంగారు ఆభరణాలను దొంగలించినాడు.. అట్టి వ్యక్తి వయసు దాదాపు 35 - 40 సంవత్సరాలు మధ్యలో ఉండి చామన చాయ రంగు కలిగి ఉండి, నలుపు రంగు డబ్బాలు షర్ట్ ధరించి, గోధుమ రంగు ప్యాంటు ధరించి పాక్షికంగా వికలాంగుని మాదిరిగా నడుస్తున్నాడు..అట్టి వ్యక్తి వివరాలు, ఆచూకీ కానీ తెలిపిన వారికి రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ రూ.. ఐదువేల పారితోషకం ప్రకటించబడినది.. కావున ఎలాంటి వివరాలు తెలిసిన వేములవాడ టౌన్ సీఐ - 8712656413 టౌన్ ఎస్ఐ - 8712580413.. నంబర్లకు తెలుపగలరు..

## మాదిగ మాదిగ ఉపకులాల ఆత్మ గౌరవ సభ విజయవంతం చేయండి



**గంభీరావుపేట అక్టోబర్ 21 మన వార్త ప్రతినిధి** మాదిగ మాదిగ ఉప కులాల ఆత్మగౌరవ సభ విజయవంతం చేయాలని ఈరోజు గంభీరావుపేట మండలంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద చలో సిరిసిల్ల కరపత్రం రిలీజ్ చేయడం జరిగింది ఇందులో భాగంగా దళిత నాయకులు మాట్లాడుతూ బుధవారం రోజున జరిగే మాదిగ ఉపకులాల ఆత్మగౌర సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు మాదిగ మాదిగ ఉపకులాల ప్రజలు సిరిసిల్లాలో నిర్వహించు ఆత్మగౌర సభలో వేలాదిగా పాల్గొని విజయవంతం చేసి మాదిగ మాదిగల ఉపసంఘాల బలమేంటో తెలియాల్సిన అవసరం ఉన్నదని పేర్కొన్నారు దీనికి ముఖ్య అతిథిగా మందకృష్ణ అలుపెరుగని పోరాటం చేసి సుప్రీంకోర్టు ద్వారా ఎస్సీ వర్గీకరణ సాధించిన మాదిగ బిడ్డలను మనం కృతజ్ఞతలు గౌరవించాల్సిన బాధ్యత మన అందరిపై ఉన్నదని సిరిసిల్ల మాదిగ మాదిగ ఉపసంఘాలను ప్రజలు మేధావులు విద్యార్థులు సమిష్టిగా ఐక్యమత్యంతో మందకృష్ణ గౌరవించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని అలాగే రాష్ట్ర ప్రభుత్వం ద్వారా వెంటనే ఎస్సీ వర్గీకరణ అమలుపరచిన బాధ్యత మన మాదిగ మంత్రులు మాదిగ శాసనసభ్యులపై ఉన్నది అని పేర్కొన్నారు ఇట్టి కార్యక్రమానికి దళిత నాయకులు ఇరిగి సందీప్ శనిగారపు నరేష్ ఎర్రోళ్ల భీమ్రావు తో పాటు పలు దళిత నాయకులు తిరుపతి విజయ్ అంజయ్య స్వామి శివ శ్రీను పాల్గొన్నారు.

## విద్యార్థి విద్యార్థినీలకు పాఠశాల డైరీలను పంపిణీ చేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే



**హసన్పర్తి అక్టోబర్ 21(మనవార్తప్రతినిధి కోడెపాక(శ్రీకాంత్):**హాసన్ పర్తి మండల కేంద్రంలోని పీఎం శ్రీ బాలికల జిల్లా పరిషత్ హై స్కూల్ పాఠశాలలో తన సొంత నిధులతో విద్యార్థి విద్యార్థినీలకు డైరీలను పంపిణీ చేసిన గౌరవ వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు అనంతరం ఎమ్మెల్యే విద్యార్థి విద్యార్థినిలను ఉద్దేశిస్తూ మాట్లాడుతూ పాఠశాలలో ఉపాధ్యాయులు చెప్పే ప్రతి విషయాన్ని రాసి పెట్టుకుని అలాగే ఇంటికి వెళ్ళాక తమ తల్లిదండ్రులతో ఈరోజు పాఠశాలలో ఏం జరిగింది ఉపాధ్యాయులు ఏం చెప్పారు పరీక్షలు ఎప్పుడు ఉన్నాయి తదితర అంశాలు తల్లిదండ్రులకు ప్రతి ఒక్క విద్యార్థి విద్యార్థిని తెలియపరచాలని అలాగే మీరు మంచిగా చదువుకొని మంచి పేరు తెచ్చుకొని పాఠశాల కి మరియు తమ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకొస్తే వారికి చాలా గర్వకారణంగా ఉంటుందని పరీక్షలలో తప్పితే మలర ఎలా ప్రయత్నించాలి ఎలా అనే దాని మీద దృష్టి సారించి పట్టుకోలిపోకుండా మరల చదివి ఉత్తీర్ణులు కావాలని అలాగే విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని ముఖ్యంగా పదవ తరగతి విద్యార్థినిలు టీవీలకు సెల్ ఫోన్లకు దూరగావుడి మంచి పేరు తీసుకొచ్చుకోవాలని ఎమ్మెల్యే సూచించారు అనంతరం పాఠశాలకు చెందిన మహమ్మద్ ఇసాక్ అనే విద్యార్థి స్టేట్ లెవెల్ జూనియర్ బాక్సింగ్లో గోల్డ్ మెడల్ సాధించిన సందర్భంగా అతన్ని అభినందించి అంతర్జాతీయ స్థాయిలో పాల్గొని వరంగల్ హసన్పర్తికి అలాగే ఈ పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని అతనికి సూచించడం జరిగింది ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ రజిత, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు %ఁ% ఆత్మకూర్ వైస్ చైర్మన్ తంగెళ్లపల్లి తిరుపతి, మండల అధ్యక్షుడు పోరెడ్డీ మహేందర్ రెడ్డి, 66వ డివిజన్ అధ్యక్షుడు కనపర్తి కిరణ్, అసంపర్తి మండల అధ్యక్షుడు సౌరం చరణ్, మాజీ జడ్పీటీసీలు, ఎర్రగట్టుగుట్ట డైరెక్టర్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థి విద్యార్థినీలు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గజ్వేల్ లో హిందువుల భారీ ర్యాలీ



**గజ్వేల్ అక్టోబర్ 21(మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో సోమవారం హైందవ సోదరుల ఆధ్వర్యంలో స్థానిక అంగడిపేట్ హనుమాన్ దేవాలయం నుండి ఇందిరాపార్క్ చౌరస్తామీదుగా అంబేద్కర్ విగ్రహం, వివేకానంద విగ్రహం వరకు చేరుకుని అక్కడి నుండి పోలీస్ స్టేషన్ వరకు భారీ ర్యాలీతో వెళ్లి పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు సికింద్రాబాద్ లో ముత్యాలమ్మ దేవాలయం మీద దాడి చేసిన నిందితులను వారికి సహకరించిన వారిని శిక్షించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు అనంతరం అంబేద్కర్ చౌరస్తా వద్ద హైందవ సోదరులు మాట్లాడుతూ హిందూ దేవాలయాల మీద హిందువుల మీద దాడి చేయడం హేయమైన చర్య అని ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## గ్రూపు వన్ అభ్యర్థులకు అత్యంత కీలక సమయంలో అండగా వైఎస్ఆర్



**తెలంగాణ స్టేట్ ఇన్చార్జి భాస్కర్ చారి,అక్టోబర్21,(మనవార్త)** నేటి నుండి ప్రారంభం అయిన గ్రూప్ వన్ పరీక్షల కొరకు హైదారాబాద్ కు తరలివచ్చిన అభ్యర్థులకు ఏనుగు సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో సౌకర్యాలను కల్పించడం జరిగింది. సంవత్సరాల తరబడి అనునిత్యం పుస్తకాలతో కుస్తీ పట్టి రాష్ట్ర అత్యున్నత ఉద్యోగాల కొరకు సనద్ధమై ఏడు రోజుల పాటు సాగనున్న పరీక్ష సమయంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి హైదారాబాద్ లో పరీక్ష కొరకు వచ్చే అభ్యర్థులకు మళ్ళీ భోజనం,వసతి విషయంలో ఇబ్బందులు పడాల్సిన అవసరం లేకుండా ప్రశాంత వాతావరణంలో వారు పరీక్షలు రాసేలా ఘట్కేసర్ మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్ రెడ్డి వైఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్ని వసతులు కల్పించి చదువులో కష్టం మీది మీకు కావాల్సిన అన్ని వసతులు కల్పించే బాధ్యత నాది అని ఆయన చేస్తున్న సహాయం పట్ల ముగ్ధులైన అభ్యర్థులు ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.